క్లుప్తంగా

రేపు ఇంటర్వ్యూలు

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ల నియమకానికి ఈ నెల 13వ(రేపు) తేదీన కళాశాలలో ఉదయం 10 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. పీహెచ్‌డీ, ఎంఫిల్, నెట్, సెట్ వంటి అదనపు అర్హతలతో పాటు బోధన అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

కలెక్టర్‌కు వినతులు



తిరుమలాయపాలెం: కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం/తిరుమలాయపాలెం: ఎస్సీ వర్గీకరణపై పునఃపరిశీలించాలని, 341, 342 ఆర్టికల్స్ యథావిధిగా ఉంచాలని కోరుతూ మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యాన బుధవారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు వినతి పత్రం అందజేసింది. వినతి అందించిన వారిలో రాష్ట్ర సీనియర్ నాయకుడు గుంతేటి వీరభద్రం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, ఉపాధ్యక్షులు భాస్కర్, దాసరి శ్రీనివాస్, రాధాకృష్ణ, కనకరాజు, ఎల్లయ్య, మల్లయ్య, జ్యోతి, తదతరులు పాల్గొన్నారు. అలాగే వరదలతో దెబ్బతిన్న పంటలతో పాటు పంట భూములకు తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుతూ బుధవారం రాకాసితండాకు వచ్చిన కేంద్ర బృందానికి, కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా బృందం వినతి పత్రం అందజేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు, కె.రంగయ్య, ప్రభాకర్, రామకృష్ణ, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హోమియో వైద్య శిబిరం

తిరుమలాయపాలెం: మండలంలోని కాకరవాయి ప్రభుత్వ హోమియో వైద్యశాల ఆధ్వర్యాన పిండిప్రోలు గ్రామంలో వయోవృద్ధులకు బుధవారం హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరం నిర్వాహకురాలు డాక్టర్ జి.భార్గవి వివిధ వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ఆయుష్ వరంగల్ ప్రాంతీయ ఉపసంచాలకులు డాక్టర్ ప్రమీల దేవి ఆదేశానుసారం ఈ క్యాంపు నిర్వహించగా వీటి దాస్, డి.జయశ్రీ, శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, బాలాజీ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

నేలకొండపల్లి: నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన మాణిక్‌రావును బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం పలు గ్రామాల్లో ఉన్న రెవెన్యూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా.. దశల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, నాయకులు దోసపాటి శేఖర్, బచ్చలకూరి నాగరాజు, అంజిని, వేణు, సత్యనారాయణ, నరేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎంపీ నివాళి

ఖమ్మంవన్‌టౌన్: ప్రముఖ వైద్యుడు బొల్లికొండ శ్రీనివాసరావు మాతృమూర్తి రమణమ్మ బుధవారం మృతి చెందారు. ఈమేరకు నగరంలోని ఎస్‌ఎస్‌టీ రోడ్డులో గల శ్రీదేవి నర్సింగ్ హోమ్‌కు వెళ్లి డాక్టర్ శ్రీనివాసరావు కుటుంబసభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డాక్టర్ వై.రవీంద్రనాథ్, రవిమారుత్, కాకి భాస్కర్, కొప్పుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లు భవనాల పరిశీలన

నేలకొండపల్లి: మండలంలోని కొత్తకొత్తూరు, బోదులబండ గ్రామాల్లో ఉన్న రైస్ మిల్లులోని భవనాలను డీటీసీపీ టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్ బుధవారం పరిశీలించారు. భవనాలకు సంబంధించిన వివరాలను యజమానులను అడిగి తెలుసుకుని, సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.

మున్నేరు ఘాట్..



కాల్వొడ్డు వద్ద పరిశీలిస్తున్న మేయర్, కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: వినాయక చవితి సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాల నిమజ్జనం కోసం కాల్వొడ్డు, ప్రకాశ్‌నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మున్నేరుఘాట్‌లను మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్యలు బుధవారం పరిశీలించారు. గణపతుల విగ్రహాల నిమజ్జనంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఖానాపురం ఊరచెరువు నాల పొంగి చైతన్యనగర్, కవిరాజ్ నగర్ ప్రాంతాల్లోకి చేరిన వరద నీరు(ఫైల్)



ఆక్రమణలపై టాస్క్..

ఇళ్ల మునకతో మేల్కొంటున్న అధికారులు

- కనిపించని గత ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్
- అడ్డగోలు నిర్మాణాలతో పూడుకుపోయిన నాలాలు
- ఇతర శాఖలతో సంబంధం లేకుండానే అనుమతులు

ఖమ్మంమయూరిసెంటర్: హైదరాబాద్, వరంగల్ వంటి మహానగరాలకు ధీటుగా ఖమ్మం నగరం అభివృద్ధిలో దూసుకుపోతోంది. ప్రజల జీవనానికి అనువైన ప్రాంతంగా ఉండడంతో నివాసుల సంఖ్యతో పాటు బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలూ పెరుగుతున్నాయి. అయితే చెరువుల బఫర్ జోన్లు, నాలా ప్రాంతాలు ఇలా దేన్నీ వదలకుండా నిర్మాణాలు చేపట్టడంతో నగరాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా వరద ముంచెత్తింది. ఈ క్రమంలో అధికారులు ఇప్పుడే మేల్కొనట్లుగా హడావుడిగా ఆక్రమణలు తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎప్పటికప్పుడు ఆక్రమణలను పరిశీలించి తొలగించాల్సిన ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ ఇప్పుడు అడ్రస్ కూడా లేదు. ఇరిగేషన్, ఫైర్, రెవెన్యూ శాఖల ఎన్‌ఓసీలు లేకుండానే ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో వందలాది భవన నిర్మాణాలకు అడ్డగోలు అనుమతులు జారీ అయినట్లు తెలుస్తోంది. ఆక్రమణలపై ప్రజలు రోడ్డెక్కుతుండడంతో టాస్క్‌ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేసేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు.

పెరిగిన 'రియల్' దందా..

బయట ప్రాంతాలతో పోలిస్తే ఖమ్మంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువగానే ఉంది. నగరంలో జనాభా పెరుగుతుండడంతో ఇక్కడ స్థలాలకు డిమాండ్ పెరిగి ప్రభుత్వ స్థలాలు, ఎన్నెస్పీ కాల్వలు, చెరువుల నాలాలు ఇలా దేన్నీ వదలకుండా తమ స్థలాల్లో కలిపేసుకుని రియల్ వ్యాపారులు అక్రమ నిర్మాణాలను యథేచ్ఛగా సాగిస్తున్నారు. తమకున్న రాజకీయ, అధికార పలుకుబడితో నిర్మాణ అనుమతులను తీసుకుంటున్నారు. కొంతమంది అధికారులు ఇదే అదనుగా కాసులకు కక్కుర్తి పడి అడ్డగోలుగా అనుమతులు ఇచ్చి తమ స్వామిభక్తిని చాటుకుంటున్నారు.

కొరవడిన పర్యవేక్షణ..

గ్రామ పంచాయతీల్లో, పురపాలక, నగర పాలక సంస్థల్లో భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి. 2020 ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం టీఎస్‌బీపాస్‌ను తీసుకురావడంతో భవన నిర్మాణాలకు సంబంధించి అనుమతులు, వాటి పర్యవేక్షణకు కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు అక్రమ నిర్మాణాలను గుర్తించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంలను సిద్ధం చేశారు. ఈ టీంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో పాటు ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ శాఖల నుంచి సిబ్బంది సభ్యులుగా ఉండి ప్రభుత్వ స్థలాలు, కాల్వలు, నాలాలపై అక్రమంగా నిర్మాణాలు చేపడితే గుర్తించి చర్యలు తీసుకోవాల్సి ఉంది. కాగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఈ టీం ఊసే లేకపోవడంతో చెరువుల నాలాలు, ఎన్‌ఎస్‌పీ కాల్వలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నా.. అధికారులు స్పందించడం లేదనే విమర్శలు ఉన్నాయి. అధికారుల తీరుతో నగరంలో పలు నాలాలు ఆక్రమణలకు గురైనట్లు ప్రజలు పేర్కొంటున్నారు.

కొత్తగా టాస్క్‌ఫోర్స్ టీం..

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆక్రమణలను గుర్తించేందుకు అధికారులు టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. కేఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో పాటు రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ సిబ్బందితో టీమ్‌లను ఏర్పాటు చేసి నగరంలో ఆక్రమణలను గుర్తించాలని నిర్ణయించారు. ఇటీవల కురిసిన వర్షాలతో చైతన్యనగర్, కవిరాజ్‌నగర్ ప్రాంతాలు నీట మునగడంతో ప్రజలు రోడ్డెక్కి నాళాలపై ఆక్రమణలను తొలగించాలని ఆందోళన చేపట్టారు. దీంతో కేఎంసీ కమిషనర్ అధికారులను ఆదేశించి నాళా పై నిర్మించిన ఐస్ ఫ్యాక్టరీని వెంటనే తొలగించారు. ఇలా నాళాలపై నిర్మించిన భవన యజమానుల డాక్యుమెంట్లను అధికారులు పరిశీలించి, ఒకవేళ అక్రమంగా నిర్మాణాలు చేపడితే కూల్చివేయాలని ఆదేశించారు. భవిష్యత్‌లో ఇలా జరగకుండా పటిష్టమైన టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు.

ఆక్రమణలను గుర్తిస్తాం..



నగరంలో నాలాలు, బఫర్‌జోన్‌లు, ఎఫ్‌టీఎల్‌లలో జరిగిన ఆక్రమణలను గుర్తిస్తున్నాం. అన్ని డాక్యుమెంట్లను పరిశీలించి అక్రమంగా నిర్మించిన వాటిని తొలగిస్తాం. భవిష్యత్‌లో ఆక్రమణలు జరగకుండా టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటు చేస్తాం. అనుమతులు ప్రకారం నిర్మాణాలు లేకుంటే మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటాం.

– అభిషేక్ అగస్త్య, కమిషనర్, కేఎంసీ

యథాస్థితికి యూపీహెచ్‌సీ..

కోలుకున్న వెంకటేశ్వరనగర్ యూపీహెచ్‌సీ సెంటర్

- వరద తాకిడికి పాడైన మందులు, ఇతర సామగ్రి
- 10 రోజుల తర్వాత తెరుచుకున్న వైనం
- ఓపీ సేవలు ప్రారంభించిన అధికారులు



మున్నేరు వరద తాకిడికి తడిసిన మందులు(ఫైల్)

ఖమ్మంవైద్యవిభాగం: ఈ నెల ఒకటవ తేదీన వచ్చిన మున్నేరు వరద తాకిడికి వెంకటేశ్వరనగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్(యూపీహెచ్‌సీ) పూర్తిగా నీటమునిగి.. అందులోని మందులు, ఇతర సామగ్రి మొత్తం ఎందుకు పనికి రాకుండా పోయాయి. అంతేకాక ఫ్రిజ్‌లలో నిల్వ ఉంచిన వ్యాక్సిన్లు సైతం వినియోగించుకునే వీలు లేకుండా పోయాయి. దీంతో సెంటర్‌ను సాధారణ స్థితికి తీసుకురావడానికి 10 రోజులు సమయం పట్టింది. ప్రస్తుతం వరద ముంపు ప్రాంతాలు ఇప్పుడిప్పుడే కోలుకుంటుండగా వెంకటేశ్వరనగర్ పరిస్థితి కూడా అదే స్థితిలో ఉంది.

మూడు రోజుల తర్వాతే..

సారథినగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన యూపీహెచ్‌సీ సెంటర్.. కింద ఫ్లోర్‌లో ఉండడంతో ఫ్లోర్ అంతా నీట మునిగింది. దీంతో ఆ వరద తాకిడితో మూడు రోజుల పాటు సెంటర్‌ను తెరవడానికి సాధ్యం కాలేదు. అందులో పేరుకుపోయిన బురద, చెత్తాచెదారం, తడిసిన మందులు తొలగించడానికి సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. ముఖ్యంగా చిన్నారులకు వినియోగించే వ్యాక్సినేషన్‌తో పాటు నిల్వ చేసే ఫ్రిజ్‌లు నామరూపాలు లేకుండా పోయాయి.

ఓపీ సేవలు ప్రారంభం..



సిబ్బందికి సూచనలు చేస్తున్న జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ రమణ

వరద కారణంగా యూపీహెచ్‌సీ అంతా బురద మేటలు వేయడంతో దాన్ని సాధారణ స్థితికి తీసుకురావడానికి 10 రోజుల సమయం పట్టింది. దీనికి డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుబ్బారావు ప్రత్యేకంగా దృష్టి సారించి హెల్త్ సెంటర్‌ను యుద్ధప్రాతిపదికన బాగుచేయించి అందుబాటులోకి తెచ్చారు. దీంతో బుధవారం ఓపీ సేవలు ప్రారంభమయ్యాయి. అయితే అర్బన్ హెల్త్ సెంటర్ 10 రోజులకు పైగా అందుబాటులో లేకపోవడంతో సెంటర్ పరిధిలోని బొక్కలగడ్డ, మంచికంటినగర్, వెంకటేశ్వరనగర్, సారథినగర్, జూబ్లీక్లబ్ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాల ద్వారా వైద్య సేవలు అందించారు. కాగా, మరో మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో దీని సేవలు పునరుద్ధరించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

యథావిధిగా వైద్య సేవలు..



వెంకటేశ్వరనగర్ యూపీహెచ్‌సీలో వైద్య సేవలు పునరుద్ధరించాం. ప్రస్తుతం మామిళ్లగూడెం యూపీహెచ్‌సీ నుంచి మందులు తీసుకొచ్చి అందిస్తున్నాం. క్లీనింగ్ పూర్తి కాగా, కరెంట్ ఈ రోజు పునరుద్ధరిస్తాం. ఫ్రిజ్‌లు, ఇతర సామగ్రిని రిపేరు చేయించాల్సి ఉంది. రెండు, మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో, యథావిధిగా వైద్య సేవలు అందిస్తాం.

– వి. సుబ్బారావు, డీఎంహెచ్‌ఓ, డాక్టర్

భక్తిశ్రద్ధలతో వినాయకుడికి పూజలు



ఖమ్మంఅర్బన్: గరికపూజలో పాల్గొన్న భక్తులు



రాపర్తినగర్: వివేకానందా కాలనీలో పూజలు చేస్తున్న చిన్నారులు

ఖమ్మంఅర్బన్/రాపర్తినగర్: నగరంలోని ఇందిరానగర్ బాలగణపతి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మండపంలో వినాయకుడికి బుధవారం అర్చకుడు గిరిధర్ ఆధ్వర్యాన భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేక పూజలు చేయగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనగా ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు బాజిన్ని వీరయ్య, తిరుపతిరావుల ఆధ్వర్యాన తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అలాగే రాపర్తినగర్ వివేకానందా కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో సరస్వతి పూజ చేశారు.

వరద బాధితులను ఆదుకోవాలి

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంరూరల్: భారీ వర్షాలు, వరదలతో సర్వం కోల్పోయిన బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందించే ఆదుకోవాలని పలువురు వక్తలు అన్నారు. బుధవారం ఈమేరకు నగరంలోని మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలైన బొక్కలగడ్డ, వెంకటేశ్వరనగర్, ఖమ్మం రూరల్ మండలంలోని రాజీవ్‌గృహ ప్రాంతంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర ప్రతినిధి బృందం పర్యటించి, ఇంటింటికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కెచ్చల రంగయ్య, జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వి ప్రభాకర్ మాట్లాడుతూ.. వరదల్లో చిక్కుకున్న ఇళ్లకు రూ.లక్ష, పంట నష్టానికి ఎకరాకు రూ.లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ.. వరద ప్రభావిత ప్రాంతాల విద్యార్థులకు ఫీజుల్లో రాయితీలు ఇవ్వాలని, ఉచితంగా బుక్స్ అందించాలని కోరారు. అదే విధంగా ఖమ్మంరూరల్ మండలంలోని కాచిరాజుగూడెం, వాల్యాతండాలో దెబ్బతిన్న, మేటవేసిన భూములను సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కెచ్చల రంగయ్యలు వేర్వేరుగా పరిశీలించారు. ఎకరాకు రూ. 50వేల నుంచి రూ.లక్ష పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు చిన్న చంద్రన్న, రామకృష్ణ, ఆవుల వెంకటేశ్వర్లు, సీవై.పుల్లయ్య, ఆవుల అశోక్, ఝాన్సీ, శోభ, మంగతాయి, శివ నాయక్, వంశీ, ప్రభాకర్, పి.రామకృష్ణ, చంద్రన్న, వెంకటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసోత్సవాలు

తిరుమలాయపాలెం/నేలకొండపల్లి: మండలాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యాన పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం బాలాజీనగర్‌తండా పరిధిలోని రమణాతండాలో గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహార ప్రాముఖ్యతను వివరించగా ద తల్లి పాల ప్రాముఖ్యత యుక్తవయస్సు పిల్లల ఆహారం తదితర విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ ఉదయశ్రీ,, సూపర్‌వైజర్ సావిత్రి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే నేలకొండపల్లి మండలం చెరువుమాధారం సెక్టార్‌లోని రైతు వేదికలో సామూహిక అన్నప్రాసన, అక్షరాభ్యాసం, సీమంతాలు నిర్వహించి పోషక లోపం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ సరస్వతి, సూపర్‌వైజర్లు బి.పార్వతి, లక్ష్మీకుమారి, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎస్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ జీపీ కార్మికుడి మృతి

కామేపల్లి: మండలంలోని బాసిత్‌నగర్ గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికుడు లక్ష్మణ్(30) వారం రోజుల క్రితం ఇంట్లో ప్రమాదవశాత్తు పడడంతో తలకు తలకు బలమైన గాయమైంది. దీంతో కుటుంబీకులు ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తుండగా.. పరిస్థితి విషమించి బుధవారం ఉదయం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాగా, ప్రభుత్వం అందించిన రూ.10 వేల ఆర్థిక సాయాన్ని ఎంపీఓ ప్రభాకర్‌రెడ్డి అందించారు.

ప్రభుత్వ ప్లాట్లలోనే అత్యధిక నష్టం

ఖమ్మంఅర్బన్: ఈ నెల 1న వచ్చిన మున్నేరు వరదకు గత ఇరవై, ముప్పై ఏళ్ల క్రితం గత పాలకులు పేదలకు పంచిన నగరంలోని రామన్నపేటకాలనీ, దానవాయిగూడెంకాలనీ, ధంసలాపురం, మంచికంటినగర్, కవిరాజ్‌నగర్ వంటి లోతట్టు ప్రాంతాల్లోని ప్లాట్లే ఎక్కువ శాతం నీట మునిగాయి. ఈ ప్లాట్లు ఎక్కువగా మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో ఉండడంతోనే సర్వం కోల్పోవాల్సి వచ్చిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు ప్రభుత్వం చెరువులు, వాగుల పరిధిలో ఎఫ్‌టీఎల్, చెరువు భూముల్లో నిర్మాణాలు చేస్తే వాటిని కూల్చివేస్తుండగా.. పేదలకు ఇలాంటి ప్రభావిత ప్రాంతాల్లో ఇవ్వడం ఎంత వరకు న్యాయమని, దీనికి శాశ్వత పరిష్కారంగా వేరేచోట ఇళ్లు కట్టించి ఇస్తారా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ధంసలాపురంలో సుమారు 2 వేల ప్లాట్లు ఇస్తే వాటిలో 1,400 ఇళ్లు పైగానే నీటమునిగాయని, దానవాయిగూడెం, రామన్నపేట కాలనీల్లో సుమారు 3 వేల ప్లాట్లు ఇస్తే సగం వరకు మునిగాయని చెబుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇలాంటి వాటిపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించడంతో పాటు భవిష్యత్లో పక్రృతీ వైపరీత్యాల బారిన పడకుండా స్థలాలు కేటాయించాలని కోరుతున్నారు.



మున్నేరు వరదముప్పులో రామన్నపేట కాలనీ

'హార్వెస్ట్' విద్యార్థుల ప్రతిభ




ప్రతిభ చూపిన విద్యార్థులతో యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: భారత గణాంక శాస్త్రజ్ఞుడు, పద్మ విభూషణ్ సీఆర్ జయంతిని పురస్కరించుకుని సీఆర్ రావు అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ దేశవ్యాప్తంగా నిర్వహించిన గణితం, గణాంక శాస్త్ర ఒలంపియాడ్ పరీక్షల్లో తమ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని హార్వెస్ట్ కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డిలు తెలిపారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించి మాట్లాడారు. అందులో షణ్ముఖి ప్రథమ స్థానం, ఎస్.రుష్యేంద్రమణి, రుష్మిత చౌదరిలు తృతీయ స్థానాల్లో నిలవగా.. వీరికి హైదరాబాద్‌లో మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు నగదు ప్రోత్సాహక బహుమతులు అందించారన్నారు. కార్యక్రమంలో ఐఐటీలు ఇన్‌చార్జ్‌లు జి.ఉమామహేశ్వరరావు, కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అనాథ శవాలకు అంత్యక్రియలు

ఖమ్మంవైద్యవిభాగం: ఖమ్మం టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో లభించిన మృతదేహాన్ని, ఖమ్మం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల మున్నేరులో లభ్యమైన గుర్తుతెలియని సుమారు 35 ఏళ్ల మగ వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో భద్రపరిచారు. నాలుగు రోజులైనా మృతదేహాలకోసం ఎవరూ రాకపోవడంతో అనాథ మృతదేహాలుగా భావించిన పోలీసులు అన్నం ఫౌండేషన్‌కు సమాచారం ఇవ్వగా.. వారు పోలీసులు, వైద్యశాల సిబ్బంది సమక్షంలో స్వాధీనం చేసుకొని నగరంలోని బల్లేపల్లి వైకుంఠధామంలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. అన్నం ఫౌండేషన్ బాధ్యులు అన్నం అమరేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నా



ఆస్పత్రి ఎదుట ధర్నా చేస్తున్న సిబ్బంది, నాయకులు

నేలకొండపల్లి: పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ బుధవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వద్ద సిబ్బంది ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. గత నాలుగు నెలలుగా వేతనాలు అందక పస్తులతో విధులు నిర్వర్తించాల్సి వస్తుందన్నారు. సిబ్బంది పట్ల ఇంకెన్నాళ్లు ఈ వివక్ష అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి సంఘీభావంగా ఇఫ్టూ ఏరియా పాలేరు కార్యదర్శి పగిడికత్తుల రామదాసు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ ఇస్లావత్ వెంకట్, హిరాలాల్, సైదావలీ, కమల, యశోద, శ్రీలత పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూత

- ఖమ్మంవ్యవసాయం: మున్నేరు వరద బాధితులకు బుధవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ట్రాలీ వర్కర్స్ యూనియన్ నాయకుడు నున్నా మాధవరావు ఆధ్వర్యాన మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్ చేతుల మీదుగా బియ్యం, కూరగాయలను పంపిణీ చేశారు.
- ఖమ్మం సహకారనగర్: రాకాసితండా, జల్లేపల్లి, కరుణగిరి ప్రాంతాల్లోని వరద బాధితులకు రైట్ ఛాయిస్ అకాడమీ ఆధ్వర్యాన సుమారు 500 పైగా కుటుంబాలకు దుప్పట్లు, వంట గిన్నెలు, చాపలు, ఆహార పొట్లాలు, తాగునీరు అందించారు.
- ఖమ్మంరూరల్: కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పంపించిన నిత్యావసర సరుకులు, దుస్తులను మండలంలోని రాజీవ్‌గృహకల్ప, తనగంపాడు, తీర్థాల గ్రామాల్లోని వరద బాధితులకు బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి బుధవారం పంపిణీ చేశారు.అలాగే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన నిత్యావసరాలు అందించారు.
- ఖమ్మంఅర్బన్: నగరంలోని 59వ డివిజన్ దానవాయిగూడెం కాలనీలో వరద బాధితులకు బీజేపీ ఖమ్మం అర్బన్, టౌన్ అధ్యక్షుడు కుమిలి శ్రీనివాసరావు ఆధ్వర్యాన 300 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.
- తిరుమలాయపాలెం: ఆకేరు వరద తాకిడికి నష్టపోయిన రాకాసితండా ప్రజలకు మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన దుస్తులు అందించారు.
- కూసుమంచి: కేంద్ర మంత్రులు పంపించిన నిత్యావసరాల కిట్లను పాలేరు, నానుతండాలో వరద బాధితులకు బీజేపీ నాయకులు అందజేశారు.
- నేలకొండపల్లి: మండల కేంద్రంలోని లక్ష్మీప్రసన్న హోటల్ నిర్వాహకులు వరద బాధితులు 100 మందికి అన్నదానం, దుస్తులు పంపిణీ చేశారు.
- కామేపల్లి: వరద బాధితుల కోసం కలెక్టర్ 'నా ఖమ్మం కోసం నేను' కార్యక్రమానికి పిలుపు ఇవ్వడంతో బుధవారం ఎంపీడీఓ రవీందర్ ఆధ్వర్యాన మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో విరాళాల సేకరణ చేపట్టి గ్రామస్తుల నుంచి విరాళాలను సేకరించారు.
- ఖమ్మంమయూరిసెంటర్: హెల్పింగ్ హ్యాండ్స్ టూ పీపుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యాన డాక్టర్ పారా ఉదయ్ కుమార్, పారా సత్యనారాయణ సమక్షంలో మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాల్లోని 400 కుటుంబాలకు నిత్యావసరాలను అందజేశారు. అలాగే రామన్నపేట, దానవాయిగూడెం వరద బాధితులకు నావా లిమిటెడ్, హైదరాబాద్ ఆధ్వర్యాన 1000 వరద సహాయక కిట్ల(దుప్పట్లు, స్టీల్ వస్తువులు)ను అందించారు.
- ఖమ్మంగాంధీచౌక్: మున్నేరు వరద బాధితులకు నగరంలోని గట్టయ్యసెంటర్ యోగా స్టూడియో నిర్వాహకులు బుధవారం రూ.50 వేల నగదును మోతినగర్, బొక్కలగడ్డ, మంచికంటినగర్, జూబ్లీక్లబ్ ప్రాంతాల్లోని 25 పేద కుటుంబాలకు పంపిణీ చేశారు.
- ఖమ్మం మామిళ్లగూడెం: అంతర్జాతీయ మిమిక్రి కళాకారుడు రమేష్‌తో పాటు ఆయన సతీమణి శైలజ ఆధ్వర్యాన మున్నేరు వరదకు సర్వం కోల్పోయిన కళాకారులకు ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో రూ.25,000లతో పాటు రూ.5,000లు విలువ గల నిత్యావసర సరుకులు అందజేశారు. అలాగే ఖమ్మం కాల్వొడ్డులోని వరద బాధితులకు ముదిగొండ సెయింట్ ఆన్స్ పాఠశాల ఆధ్వర్యాన దుస్తులు అందజేశారు.



ఖమ్మం సహకారనగర్: నిత్యావసరాలు అందిస్తున్న రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ కిరణ్‌కుమార్



ఖమ్మంగాంధీచౌక్: ఆర్థిక సాయం చేస్తున్న యోగ స్టూడియో నిర్వాహకులు



ఖమ్మం మామిళ్లగూడెం: కళాకారులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న దృశ్యం



ఖమ్మంమయూరిసెంటర్: నిత్యావసరాలు అందిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ బాధ్యులు



కాల్వొడ్డులో దుస్తులు పంపిణీ చేస్తున్న ముదిగొండ సెయింగ్ ఆన్స్ పాఠశాల బాధ్యులు

అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ విలీనం

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను బుధవారం సీపీఐ, సీపీఎం ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ తెలంగాణ పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్, మహ్మద్ రజబ్‌అలీ, సీనియర్ నాయకుడు కూరాకుల నర్సయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమరవీరులకు స్మరించుకుని వారి త్యాగాలను కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంమయూరిసెంటర్: అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు